మూడేళ్లుగా నత్తనడకన!

అసంపూర్తిగా కేజీబీవీ భవనం

- సమస్యల నిలయంగా అద్దె భవనం
- సరిపడాలేని మరుగుదొడ్లు, స్నానాల గదులు
- ఇబ్బందుల్లో బాలికలు, టీచర్లు



నిర్మాణ దశలో ఉన్న కేజీబీవీ భవనం



తరగతి గదులు లేక చెట్లకిందే బోధిస్తున్న ఉపాధ్యాయురాలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో మూడేళ్ల క్రితం చేపట్టిన కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఎనిమిదేళ్ల క్రితం తిరుమలగిరి గ్రామం నూతన మండల కేంద్రంగా ఏర్పాటు కావడంతో ప్రభుత్వం ఇక్కడ కేజీబీవీని ఏర్పాటు చేసింది. సొంత భవనం లేకపోవడంతో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని పాఠశాలతోపాటు అందులోనే హాస్టల్‌ను నడిపిస్తున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నూతన భవన నిర్మాణానికి రూ.3.35కోట్లు మంజూరు చేసింది. దీంతో మూడేళ్ల క్రితం నిర్మాణ పనులు ప్రారంభించినా నేటికీ పూర్తి కాలేదు.

240 మంది విద్యార్థినులకు రెండే గదులు

తిరుమలగిరిసాగర్‌లోని కేజీబీవీలో ప్రభుత్వం ఆంగ్లమాధ్యమం ప్రారంభించింది. దీంతో ఈ పాఠశాలలో అడ్మిషన్ల సంఖ్య భారీగా పెరిగింది. ప్రారంభమైన సంవత్సరం ఆరో తరగతి నుంచి ఎనిమిది తరగతి వరకు మాత్రమే ఉండగా ప్రస్తుతం పదో తరగతి వరకు ఈ పాఠశాలలో విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మొత్తం 240 మంది విద్యార్థులు ఉన్నారు. కానీ ఇక్కడ మాత్రం వారికి వసతులు కరువయ్యాయి. తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు ఉన్న రెండు గదుల్లో బోధిస్తుండగా మిగతా విద్యార్థులను హాస్టల్ కోసం తీసుకున్న భవనంలో చెట్లకింద కూర్చోబెట్టి బోధిస్తున్నారు. మూడు తరగతులు ఒకే దగ్గర బోధిస్తుండటంతో ఉపాధ్యాయులు చెప్పేది ఎవరికి అర్థం కావడం లేదని విద్యార్థులు పేర్కొంటున్నారు. వర్షం వస్తే వీరి పరిస్థితి అగమ్యగోచరం. హాస్టల్‌లో ఉన్న గదిలో కూర్చోబెట్టి కాలం వెళ్లదీస్తున్నారు.

వంతుల వారీగా స్నానాలు, మరుగుదొడ్లకు..

ఈ పాఠశాలలో సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రతిరోజూ విద్యార్థినులు నానా ఇబ్బందులు పడుతున్నారు. 240 మంది బాలికలకు ఉన్నది ఆరు మరుగుదొడ్లు మాత్రమే. స్నానం చేయాలంటే ఒక గంట ముందు నుంచే లైన్‌లో నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. పాఠశాల సిబ్బందికి ప్రత్యేకంగా మరుగుదొడ్లు లేకపోవడంతో వారు కూడా వీటినే ఉపయోగించుకోవాల్సి దుస్థితి. దీంతో చేసేదేమీ లేక వంతుల వారీగా ఉపయోగించుకుంటున్నామని బాలికలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీచర్లు కూడా వీటినే ఉపయోగించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి కేజీబీవీ నూతన భవనాన్ని పూర్తిచేసి తమ సమస్యలు పరిష్కరించాలని పాఠశాల బాలికలు, మహిళా ఉపాధ్యాయులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



పాఠశాలలో సరైన వసతులు లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నాం. గదులు చాలా ఇరుకుగా ఉన్నాయి. కూర్చోవడానికి ఆ గదులు సరిపోవడం లేదు. క్లాసు రూంలోనే మా సామగ్రిని కూడా భద్రపరుచుకుంటున్నాం. వర్షాలు వస్తే మా ఇబ్బందులు చెప్పతరం కాదు.

– శ్రవంతి, తొమ్మిదో తరగతి విద్యార్థిని

చెట్ల కింద కూర్చుంటున్నాం



పాఠశాలలో సరిపడా గదులు లేకపోవడంతో చెట్ల కింద కూర్చొని పాఠాలు వింటున్నాం. పాఠశాలలో స్నానాల గదులు, మరుగుదొడ్లు కూడా సరిపడా లేకపోవడంతో ఇబ్బంది అవుతుంది. దీంతో వంతుల వారీగా వెళ్లాల్సి వస్తుంది. మా ఇబ్బందులను గమనించి వెంటనే పరిష్కారమార్గం చూపాలి.

– ఎస్.మేఘన, ఎనిమిదో తరగతి విద్యార్థిని

శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరణ



పెద్దవూర: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జగదీశ్



డిండి: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

పెద్దవూర: ఈ నెల 13, 14, 15 తేదీల్లో నకిరేకల్‌లో నిర్వహించనున్న ఎస్‌ఎఫ్‌ఐ విద్యావైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్‌లు కోరారు. మంగళవారం వారు మండల కేంద్రంలో శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రవి, శివాని, కావ్య, రాజేష్, చందు, సాయి, నాగ పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి: ఈనెల 13, 14, 15వ తేదీల్లో నకిరేకల్‌లో నిర్వహించనున్న ఎస్‌ఎఫ్‌ఐ నల్లగొండ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రా సైదానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల నాయకులు స్వామి నాయక్, రవి, సిపాయి, క్యాబ్, గిరి, కావ్య, ప్రసన్న, తదితర, మురళీకృష్ణ తదితరులున్నారు.

డిండి: ఈనెల 13, 14, 15వ తేదీల్లో నకిరేకల్‌లో నిర్వహించే ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతుల ప్రచార కరపత్రాన్ని ఆ సంఘం నాయకులు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం దేవరకొండ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్‌నాయక్, బూడిగ వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలు, విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు వారు తెలిపారు. శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి దేవేందర్, వెంకటేష్, శ్రీకాంత్, రాకేష్, అక్షయ్, వైష్ణవి, శివలీల పాల్గొన్నారు.

విద్యా హక్కు చట్టం అమలు చేయాలి

నల్లగొండ టౌన్: జిల్లాలో అన్ని పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం అమలుచేసి గుర్తింపు లేని పాఠశాలలను రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేశ్ ఆధ్వర్యంలో మంగళవారం డీఈఓ భిక్షపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేశ్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో ఉన్న అన్ని ప్రైవేటు పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఉచితంగా సీట్లు ఇవ్వాలన్నారు. చట్టాన్ని అమలు చేయని ప్రైవేటు పాఠశాలల అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వసతులు లేని పాఠశాలలు, అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, జిల్లా కన్వీనర్ నాగపాక అంజి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

దేవరకొండ: దేవరకొండ పట్టణానికి చెందిన మేడిపల్లి పవన్‌కుమార్ హైదరాబాద్‌లో బీ.టెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.అతడి చదువుకు అయ్యే ఖర్చు నిమిత్తం మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ సహన ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సాయాన్ని క్లబ్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ మాట్లాడుతూ రానున్న రోజుల్లో క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ శివపార్వతి, అలివేలు మంగ, మిరియాల మధుబాల, మణెమ్మ, గాజుల ఉషారాణి, మోర శ్రీదేవి, బాలమణి, ఉన్నారు.

నర్సాపురంలో విషజ్వరాలు



గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టరు

మిర్యాలగూడ: దామరచర్ల మండలంలోని నర్సాపురం గ్రామంలో విష జ్వరాలు ప్రబలుతున్నాయి. పది రోజులుగా పలువురు గ్రామస్తులు వైరల్ ఫీవర్ బారినపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వైద్యాధికారులు మంగళవారం గ్రామంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యారోగ్య సిబ్బంది, ఆశవర్కర్లు ఇంటింటికి తిరిగి జ్వర పీడితులను గుర్తించి వారి నుంచి బ్లడ్ శాంపిల్స్‌ను సేకరించారు. రక్త పరీక్షల్లో వచ్చే రిపోర్ట్‌ల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని వైద్యాధికారి నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషిత నీరు, పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు జ్వరాల బారిన పడినట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఫ్రైడే పాటించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు సైతం తమ ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వానలు కురవాలని వరదపాశం



పాశాన్ని స్వీకరిస్తున్న రైతులు

డిండి: మండలంలో కొన్ని రోజుల నుంచి వర్షాలు కురవక పంటలు ఎండిపోతుండటంతో మండల పరిధిలోని ప్రతాపనగర్ రైతులు మంగళవారం వానలు కురవాలని వరదపాశం పోశారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం బెల్లంతో తయారు చేసిన పాశాన్ని బంధువులు, తోటి రైతులు ప్రసాదంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లింగాలు, తిర్పతయ్య, రాములు, వజ్ర, నిరంజన్, రాములు, శివ, లాలూ, సత్యం, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

12న రైతులకు అవగాహన సదస్సు

నేరేడుచర్ల: మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈనెల 12వ తేదీన వ్యవసాయ చట్టాలు– రైతు సంక్షేమ పథకాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల లీగల్ అథారిటీ చైర్మన్ సుంకరి క్రాంతికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు, హుజూర్‌నగర్ న్యాయవాదులు, సీఐ, ఎస్‌ఐలు హాజరవుతున్నారని తెలిపారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

దేవరకొండ: వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ అధ్యక్షుడు వస్కుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం దేవరకొండ మండల పరిధిలోని కట్టకొమ్ముగూడెంలో క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలను చేరువ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు నముద్రాల ప్రభాకర్, చిలుకూరి నిరంజన్, వనం భిక్షమయ్య, గాజుల రాజేష్, పగిడిమర్రి శ్రీనివాస్, నేనావత్ శివయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు



కొండమల్లేపల్లి: ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు



మిర్యాలగూడటౌన్‌లో..

కొండమల్లేపల్లి: ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాఠశాలల విద్యార్థులతో కలిసి ఏబీవీపీ నగర కార్యదర్శి ఆకాశ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏబీవీపీ నాయకులు కొత్త అభిలేష్, హనుమంతు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్ చిలువేరు మానస, పవన్, అనిల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్: అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆవిర్భావ వేడుకలను మంగళవారం పట్టణంలోని నారాయణ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏబీవీపీ కన్వీనర్ సుర్వి మణికంఠ సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బొల్లెపల్లి మధుమోహన్ రాజు, పగిడిపల్లి శ్రీకాంత్, కీర్తి, మల్లేశ్వరి, సిరి, నాగేందర్‌రాజు, పూర్వ కార్యకర్తలు శ్యాంకుమార్, సుధాకర్, చిట్టెంరెడ్డి అభిరామ్, విజయ్, అజయ్, వివేక్, శ్రీకాంత్, అశోక్, నవీన్ పాల్గొన్నారు.

సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



ప్రెస్ క్లబ్ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ: ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి జర్నలిస్టులు తీసుకురావాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన దేవరకొండ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ వివేకర్లను మంగళవారం ఆయన నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజె గిరిధర్‌రావు, వైఎస్ రమాకాంత్, పసుపులేటి శివ, జాలూరి వెంకటయ్య, శ్రీపతిరావు, కర్నాటి సైదులు, మణిని అంజన్, నారాయణ, రాందాస్, యాదగిరి, విష్ణు, వెంకటయ్య, ఐలి యాస్, ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



గురుకుల పాఠశాలలో అల్పాహారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మార్కెట్‌యార్డులో ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను ఆయన సందర్శించి హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారాన్ని ఆయన పరిశీలించి నాణ్యత లేకపోవడంతో సిబ్బందిపై, ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పోషకాలు కలిగిన అల్పాహారాన్ని అందించాలని, ఉదయం విద్యార్థులకు అందించే అల్పాహారం వస్తువుల లిస్టును తనకు అందించాలన్నారు. అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించి మరుగుదొడ్లు శుభ్రంగా లేవని దీంతో దోమలు వృద్ధి చెంది విద్యార్థులకు అనారోగ్యాన్ని కలిగిస్తాయని వెంటనే శుభ్రం చేయించాలన్నారు. పాఠశాల సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులు గర్వపడేలా అభివృద్ధి చెందాలన్నారు. ఆయన వెంట ఎంఈవో బాలాజీనాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

రైతులకు సౌకర్యాలు కల్పించాలి

మార్కెట్‌యార్డుకు వచ్చే రైతులకు అధికారులు సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని అవంతీపురం మార్కెట్‌యార్డును సందర్శించి మార్కెట్ కార్యదర్శి, ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని, ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ఆయన వెంట మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలని వినతి



ఆర్జేడీ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్: మండలంలోని బంగారుకుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మంగళవారం ఆర్జేడీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదానాయక్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులు ఉన్నా ఉపాధ్యాయులు లేకపోవడంతో పాఠశాలకు తాళం వేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధ్యాయులను నియమించకుండా నిర్లక్ష్యం వహించిన మండల విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు తీరుతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వీరన్న, మనీ, అనిల్, కిరణ్, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

ఉపాధి హామీ పనులపై నేడు ఓపెన్ ఫోరం

పాలకవీడు: మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీ పనులపై బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ లక్ష్మి మంగళవారం విలేకరులకు తెలిపారు. సంవత్సర కాలంలో ఉపాధి హామీ పథకం కింద చేసిన 1275 పనులకు గాను రూ.5.77 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. గత పదిహేను రోజులుగా గ్రామాల్లో జిల్లా రిసోర్స్ పర్సన్స్ బృందం ఉపాధి పనులపై తనిఖీలు నిర్వహించి నివేదికలు తయారు చేసినట్లు తెలిపారు. ఈ నివేదికను ప్రజా వేదికలో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, కూలీలు ఓపెన్ ఫోరానికి హాజరు కావాలని కోరారు.

మంత్రులకు ఆహ్వానం



మంత్రి ప్రభాకర్‌ను ఆహ్వానిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్: జిల్లా కేంద్రంలోని బీసీ భవన్ వద్ద ఈ నెల 13న నిర్వహించనున్న సావిత్రీబాయి పూలే, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి రావాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలను బీసీ సంఘం నాయకులు ఆహ్వానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రామరాజు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు కాశయ్యగౌడ్, కేతోజు నంగర్, ఆదినారాయణ, పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడిన రేషన్ డీలర్లను సస్పెండ్ చేయాలి

నేరేడుచర్ల: రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన డీలర్లను సస్పెండ్ చేయడంతో పాటు వారికి రేషన్ డీలర్ షిప్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మంగళవారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో నేరేడుచర్ల మండలం మేడారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన డీలర్లను సస్పెండ్ చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు కలెక్టర్‌ను కోరారు.

నేడు దేవరకొండకు జగన్నాథ రథయాత్ర

- మధ్యాహ్నం 3.30గంటలకు యాత్ర ప్రారంభం
- ఏర్పాట్లు పూర్తి చేసిన కమిటీ సభ్యులు

దేవరకొండ: ఇస్కాన్ టెంపుల్ కూకట్‌పల్లి వారి ఆధ్వర్యంలో చేపట్టిన పూరి జగన్నాథ రథయాత్ర బుధవారం దేవరకొండ పట్టణానికి చేరుకోనుంది. ఇప్పటికే యాత్రకు సంబంధించిన కమిటీ ద్వారా ఏర్పాట్లు చేస్తున్నారు. మధ్యాహ్నం 3:30గంటలకు దేవరకొండ పట్టణానికి చేరుకోనున్న రథయాత్ర పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయం నుంచి ప్రారంభమై కొండభీమనపల్లి బంగ్లా వరకు కొనసాగనుంది. అనంతరం రాత్రి 7గంటలకు స్థానిక సాయి శివ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి వారికి మహాహారతి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

అంగరంగ వైభవంగా..

పూరి జగన్నాథ్ రథయాత్ర నేపథ్యంలో పట్టణంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. యాత్రకు స్వాగతం పలకడం మొదలు యాత్ర ప్రారంభమై ముగిసే వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నద్ధం అవుతున్నారు. మొదటి సారి దేవరకొండలో నిర్వహిస్తున్న రథయాత్రకు భారీగా భక్తులను ఆహ్వానిస్తూ పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇప్పటికే పలు మార్లు సమావేశాలు ఏర్పాటు చేయగా ఆదివారం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మహిళలతో కోలాట ప్రదర్శనలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు యాత్ర ముగిసే వరకు జరుగనున్నాయి. పూరి జగన్నాథ్ రథయాత్రకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు కావాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు.

అందరూ భాగస్వాములు కావాలి



పూరి జగన్నాథ్ రథయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. మధ్యాహ్నం ప్రారంభమై రాత్రి మహాహారతితో రథయాత్ర ముగుస్తుంది. కూకట్‌పల్లి ఇస్కాన్ టెంపుల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న రథయాత్రకు సంబంధించి దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

– పిన్నెం వెంకటేశ్వర్లు, కమిటీ అధ్యక్షుడు

కనుల పండువగా నిర్వహిస్తాం



పూరి జగన్నాథ్ రథయాత్రను కనుల పండువగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో ఎప్పుడూ చూడని రథయాత్ర దేవరకొండకు రానుంది. అనంతరం గాను కమిటీ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నాం.

– నీల సంజీవ్‌కుమార్,సాంస్కృతిక కార్యదర్శి

క్లుప్తంగా

కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న బైరం దయానంద్

మిర్యాలగూడ: దేశవ్యాప్తంగా బుధవారం కార్మికుల కోరికల దినంగా పాటించి, జిల్లా, మండలాల్లో నిర్వహించే ధర్నాల్లో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ దామరచర్ల మండల కన్వీనర్ బైరం దయానంద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తుందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ కార్మిక విధానాలను నివారించి కార్మికుల హక్కులను కాపాడేందుకు దేశ వ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి, చంద్రశేఖర్, అక్కాలు, మంగా లక్ష్మీ, సంతోష్, కమ్మ్మ, జానకి పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



సూచనలు చేస్తున్న ఎస్‌ఐ రామ్మూర్తి

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని హోటల్, రెస్టారెంట్ల నిర్వాహకులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కొండమల్లేపల్లి ఎస్‌ఐ రామ్మూర్తి సూచించారు. మంగళవారం పట్టణంలోని రెస్టారెంట్, హోటల్ నిర్వాహకులతో పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఎస్‌ఐ పలు సూచనలు చేశారు. హోటల్, రెస్టారెంట్లలో మద్యం విక్రయాలు జరిపితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హోటల్, రెస్టారెంట్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి దీక్షలు ప్రారంభం



దీక్ష చేపట్టిన భక్తులు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని శ్రీసాయి దత్తాశ్రమంలో గురు పౌర్ణమి దీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ దీక్షలను 50 మంది భక్తులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ 11 రోజుల పాటు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో శ్రీసిద్ధి సాయి పల్లకి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షులు ప్రతాప్, మట్టయ్య, సోమన్న, జగన్నాథరావు, జానకిరామయ్య, రవి, నాగన్న, విక్రం, వెంకన్న, విజయ్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ రవి

నల్లగొండ టూటౌన్: సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సముద్రాల మల్లికార్జున్ రచించిన బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అనే ఆంగ్ల పుస్తకాన్ని మంగళవారం నల్లగొండ ఆర్డీఓ రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ వృద్ధుల హక్కులు, వారి సంక్షేమానికి సంబంధించిన విషయాలను పుస్తకంలో పొందుపరచడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పుస్తక రచయిత సముద్రాల మల్లికార్జున్, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, అశోక్, లక్ష్మయ్య, పులిరాజు, రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ఘనంగా ఆకుపూజ

హుజూర్‌నగర్‌రూరల్: మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ గోపాలస్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి మంగళవారం ఆకుపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు హరికృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్‌గౌడ్, గోవిందరెడ్డి, రమేష్, భక్తులు పాల్గొన్నారు.